మురుగు సాగదు.. కష్టం తీరదు..

- తీరని పారిశుధ్య కార్మికుల వెతలు
- చిత్తూరు నగరంలో అండర్ డ్రైనేజీ కలేనా...

ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద కాలువలోకి దిగి వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికుడు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

అస్థవ్యస్థమైన డ్రైనేజీ వ్యవస్థలో నిత్యం పారిశుధ్య కార్మికులు నరకయాతన పడ్డాల్సి వస్తోంది. ఎప్పుడో మున్సిపాలిటీగా అవతరించిన నాడు ఏర్పాటు చేసిన మురికి కాలువలతోనే నెట్టుకొస్తున్నారు. అండ్ డ్రైనేజీ నిర్మాణం చిత్తూరు వాసులకు కళగానే మిగిలింది. నగర పాలక సంస్థ విస్తీర్ణం పెరిగింది. జనాభా మూడులక్షలు దాటింది. 14 పంచాయతీలు కలుపుకొని 50 డివిజన్లతో చిత్తూరు కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసినా చిత్తూరు వాసులకు నీటికష్టాలతో పాటు డ్రైనేజీ కష్టాలు తప్పడం లేదు. మధ్య తరగతి ఎక్కువగా నిశించే ప్రాంతాల్లోనూ అదే పరిస్థితి మురుగునీరు ముందుకు సాగక మురికి కాలువలు కంపు కొడుతున్నాయి. ఇక నగర పరిధిలోని సమ్స్ (మురికివాడల) పరిస్థితి అత్యంత దయనీయం.

ప్రతిరోజూ ఉదయానే నాలుగు గంటల నుంచీ విధులకు హాజరై వీధుల్లోని చెత్తలను శుభ్రం చేయడం, మురికికాలువల్లో సిల్ట్‌ను ఎత్తినా ఇరుకైన కాలువల్లో మురిగునీరు ప్రహించే పరిస్థితి లేకపోవడంతో పారిశుధ్య కార్మికుల శ్రమవృథా అవుతోంది. వర్షం వచ్చిందంటే నగరంలోని ప్రధానవీధులై చర్చివీధి, బజారు వీధి, పొన్నిమ్మ గుడివీధితో ఎంఎస్ఆర్ సర్కుల్, కూరగాలయ మార్కెట్ చౌక్, దుర్గా సర్కుళ్ళు వద్ద వర్షపు నీటితో కలసిన పోయిన మోకాళ్ల లోతు వర్షపు నీటితో కలసి పోయిన మురుగునీటిలో పాదచారులు, ద్విచక్రవాహన దార్లు ముక్కు మూసుకొని ప్రయాణం సాగించాల్సిందే....

ఎంఎస్ఆర్ సర్కిల్‌లో డ్రైనేజీ కాలువ బ్లాక్

నగర ప్రధాన కూడలి ఎంఎస్ఆర్ సర్కిల్‌లో తరచు మురుగు కాలువ బ్లాక్ అవుతోంది. దీనికి పరిష్కారం చూపడంతో నగరపాలక సంస్థ విఫలమౌతూనే ఉంది. మురుగు బ్లాక్ అయినప్పుడలా యుద్ధప్రాతిపదిన చర్యలకు ఉపక్రమించి పారిశుధ్య కార్మికులను రంగంలోకి దింపుతారు. లోతైన మురుగునీటిలో ఎలాంటి సురక్షత లేకున్నా అధికారులు ఒత్తిడి మేరకు పారిశుధ్య కార్మికులు శ్రమించాల్సి వస్తోంది. నాలుగు నెలలకు ముందుకు ఇదే ప్రాంతంలో కాలువ మూసుకుపోయి రోడ్డుపై మురుగునీరు మూడు రోజుల ప్రహించడంతో మూడు రోజుల పాటు పారిశుధ్య కార్మికులు శ్రమించి కాలువలోని వ్యర్థాలను జేసిబి ద్వారా తొలగించి నీరు ప్రహించేలా చేశారు. మొన్న కురిసిన చిన్నపాటి వర్షానికి తీరిగా కాలువ మూసుకుపోయింది. మూడు రోజులుగా ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద రోడ్డుపై మురుగునీరు ప్రహిస్తోంది. అత్యంత రద్దీ సర్కిల్ కావడంతో అన్నిరకాల వాహనాలు ఇదే మార్గంలో ప్రయాణం సాగిస్తున్నాయి. నడిచి వెళ్ళే వృద్ధులు, స్కూల్ పిల్లలు, ఇతరు ముక్కు ముసుకొని మురుగునీటిలోనే నడవాల్సి వస్తోంది. తరచు మూసుకుపోతూ రోడ్డుపై మురుగునీరు ప్రవహించి ప్రజలకు ఇబ్బందికి గురిచేస్తున్న ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద మురుగు కాలువ మూసుకుపోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అండర్ డ్రైనేజీ కళేనా...

జిల్లాలోని మొదటి కార్పొరేషన్‌గా చిత్తూరు కార్పొరేషన్ అవతరించాకా మొదటి ప్రాధాన్యతగా ఇరుకైన మురికి కాలువల స్థానంలో అండర్ డ్రైనేజీ నిర్మించాలనే ప్రతిపాదనలు బలంగా వినిపించాయి. ఈమేరకు గత మున్సిపల్ పాలక వర్గం అండర్ డ్రైనేజీ వ్యవస్థకు అవసరమైన ప్రణాళికసిద్ధం చేసింది. ప్రభుత్వం నుండీ గ్రీన్‌సిగ్నల్ వచ్చాక పనులు మొదలు పెడతామని నాటి పాలక వర్గం ప్రకటించింది. కారణాలేమిటో అండర్ డ్రైనేజీ ఏర్పాటు మరుగుపడింది. బ్రహ్మానందరెడ్డి పాత బస్‌స్టాండ్ వద్ద నిర్మించి తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్ నిర్మాణం ప్రారంభానికి నోచుకోలేదు. అస్థవ్యస్థమైన డ్రైనేజీ వ్యవస్థతో దోమల బెడద తీవ్రంగా ఉంది. మురుగునీరు కాలువల్లో నిలిచిపోవడంతో దోమల వృద్ధి అధికమై పగలు రాత్రి తేడా లేకుండా సైరవిహారం చేస్తున్నాయి. అండర్ డ్రైనేజీ నిర్మించడం ద్వారా మురికికాలువల్లో వ్యర్థాలు తగ్గి మురుగు కాలువలు మూసుకుపోయే సమస్య తీరుతుందని, వర్షపు నీరు కూడా రోడ్లుపై ప్రహించకుండా కాలువల్లో కొట్టుకుపోతుందని నగరవాసులు చెబుతున్నారు. నగర పాలక సంస్థ పక్కా ప్రణాళికతో మురికి కాలువలను ఆదునీకరించాలని కోరుతున్నారు.

మురుగునీటి కాలువ మూసుకుపోవడంతో ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

షెడ్యూల్డ్ కులాలకు సబ్సిడీ రుణాలు

షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారి నుంచి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు షెడ్యూల్డ్ కులాల సహకార లిమిటెడ్ సంస్థ కోరుతోంది. సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను జిల్లా ఛైర్మెన్ కలెక్టర్ నేతృత్వంలో ఎంపిక చేస్తారు.

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

50 శాతం బ్యాంకు సబ్సిడీతో షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధికోసం ఈ రుణాలు అందిస్తున్నారు. రుణాలు పొందిన వారు స్వయం ఉపాధి పెంచుకొనేలా యూనిట్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. అర్హులు స్థానికులై ఉండాలి. తెల్లరేషన్‌కార్డు కలిగిన వారు అర్హులు, సంవత్సరాదాయం మూడు లక్షలలోపు ఉండాలి. యూనిట్ ఏర్పాటుకు అవసరమైన భూమి కలిగి ఉండాలి. షెడ్యూల్డు కులాలకు చెందిన వారికి అందించే రుణంలో 50శాతం సబ్సిడీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తారు. మిగిలిన మొత్తం అంటే మిగిలిన 50శాతం బ్యాంకు నుంచి రుణం తీసుకొని నెలనెలా చెల్లించాల్సి ఉంటుంది.

అమృత్ జలధార స్కీమ్..

ఈ పథకం ద్వారా బోరుబావి, బోరుమోటరు (సబ్ మెర్సిబుల్) డ్రిప్, స్ప్రింక్లర్ ఏర్పాటుకు యూనిటు విలువపై 50శాతం సబ్సిడీ, రూ.50వేల వరకు సబ్సిడీ మంజూరు చేయడం జరుగుతుంది. దరఖాస్తుదారుడు 2.50 ఎకరాల భూమి కలిగి ఉండాలి, ఒంటిగా లేదా గ్రూపుగా దరఖాస్తు చేసుకోవచ్చు. సంవత్సర ఆదాయం మూడు లక్షలకు మించరాదు.

యంగ్ ఎంటర్‌ప్రైనర్స్ స్కీమ్..

ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కొరకు ముర్రాజాతి గేదెలు, (రెండు) గొర్రెల పెంపకం, మినీడైరీ (పాడిగేదెల పెంపకం) గ్రూపు, ట్రాక్టరు, ట్రైలర్, ప్యాసింజర్ వాహనం (కారు) ప్యాసింజగర్ వాహనం (వ్యాను) ఆటోమొబైల్ సర్వీసింగ్ యూనిట్, బ్యాటరీ సర్వీసింగ్ యూనిట్, క్రొవ్వొత్తుల తయారీ, ఎంబ్రాయిడరీ, అండ్ ట్రైలరింగ్, ఎలక్ట్రానిక్ గూడ్స్‌రిపేర్ సెంటర్, కంప్యూటర్ సేల్స్ అండ్ సర్వీసింగ్, సెల్‌ఫోన్ సర్వీసింగ్, కంక్రీట్ మిల్లర్, మట్ట ఇటుకల తయారీ, పచ్చళ్ళ తయారీ, ఫోటో అండ్ వీడియో షాపు, స్టీలు అండ్ సిమెంట్ షాపు, తెల్లఫినాయిల్ తయారీ, ఐస్‌క్రీమ్ తయారీ, చెప్పులషాపు, శానిటరీ మార్టు, రెడిమేడ్స్ గార్మెంట్స్ తయారీ, సేమ్యా తయారీ, టిడిపి జిరాక్స్, సివిల్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ, మినిసూపర్ బజార్, టూ వీలర్ అండ్ ఫోర్ వీలర్ మెకానిక్ వంటివి ఇందులో యూనిట్ విలువపై 50 శాతం సబ్సిడీ లేదా రూ. 60వేల వరకు సబ్సిడీ ఇవ్వనున్నన్నారు.

దరఖాస్తులు ఇలా..

దరఖాస్తు చేసుకొనే వ్యక్తి సంవత్సరపు ఆదాయం మూడు లక్షలకు మించరాదు. తెల్లరేషన్‌కార్డు కలిగి, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రం, ఆదాయపు పత్రం, బ్యాంకు పాసుపుస్తకం, భూమి పట్టాదారు పాసుపుస్తకంతో దరఖాస్తు చేసుకోవాలి, ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

భగత్‌సింగ్ జీవితం యువతకు ఆదర్శం

వర్ధంతి వేడుకలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యువకిశోరం భగత్‌సింగ్ 92వ వర్ధంతి గురువారం చిత్తూరు సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన వారిలో అగ్రగణ్యుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. దేశంలో మతోన్మాదప్రమాదాన్ని, సామ్రాజ్యవాద ప్రమాదాన్ని అధ్యయనం చేసి పోరాటం చేసిన యోధుడు అని, అతిపిన్న వయసులోనే దేశం కోసం నవ్వుతూ ఉరికంబానెక్కిన గొప్ప నాయకుడు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళినపుడే నిజమైన నివాళి అర్పించినట్లు అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్, చైతన్య, ప్రసాద్, ప్రకాష్, బాలు, లోకనాథం పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పివికెయన్ స్వయం ప్రతిపతి కళాశాలలో గెస్ట్‌లెక్చర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనందరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూజి, పిజి తరగతులను బోధించేందుకు తెలుగు, గణితం, కామర్స్, కంప్యూటర్ అప్లికేషన్, హార్టికల్చర్, జూవాలజీ, బాటనీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు సంభించిన ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. సంబంధిత సబ్జక్టులో పోస్టుగ్రాడ్యుయేషన్ తప్పనిసరి అని తెలిపారు. పిహెచ్‌డి, ఎస్ఈటి, ఎన్ఈటి బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. డెమో, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక నిర్వహిచనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనేందుకు ఈనెల 31వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 93931 17566 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

యుటిఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: పచ్చికాఫలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం యుటిఎఫ్ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బిర్లా నాయుడు, పీతాంబర రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం దేశయ్య అధ్యక్షతన నిర్వహించారు. మండల యుటిఎఫ్ గౌరవాధ్యక్షులుగా జి.దేశయ్య, అధ్యక్షులుగా కె.జయ చంద్రారెడ్డి, సహాధ్యక్షులుగా బి.కల్పన, కె.బాబు, ప్రధానకార్యదర్శిగా మర్దాల శ్రీనివాసులు, కోశాధికారిగా యు.పురుషోత్తం, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.రామ్మూర్తి, డి. పీతాంబరరెడ్డి, డి.భూపతి రెడ్డి, ఎస్. చెన్న కేశవులు, పి.లోకనాథం, కె. జయ చంద్రా రెడ్డి, ఎం.శ్రీనివాసులు అలాగే మండల కార్యదర్శులుగా డి.బాలసుబ్రమణ్యం, కె. హరిబాబు, డి.రాజేశ్వరి, ఎం.లోకనాథం, బి.మురగయ్య, టి.రామచంద్రారెడ్డి, ఎ. సుభాషిణి, బి. కామరాజు, కె.మహేష్, వి.ధనంజయులు, కె.ఎం.వి.మోహన్, డి.యోగానంద్, ఎం.నీలావతి, ఎ.కోదండయ్య, కె.హేమలతమ్మ, ఎస్.సరస్వతి, ఆడిట్ కన్వీనర్‌గా ఎం.వి.రామకష్ణ, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్‌గా ఒ.అమరావతి, సిపిఎస్ కన్వీనర్ పి.గురునాథయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులుగా ఎ.యుగంధర్, ఎం.డానియల్, పి.వెంకటముని రెడ్డి, ఎస్.నసురుల్లా, సిపిఎస్ మహిళా కన్వీనర్‌గా పి.సిద్ధిలక్ష్మీ, సభ్యులుగా డిజి.కవిత, ఎం.జయంతిలను ఎన్నుకోవడం జరిగింది.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలం లక్కనపల్లి పంచాయతీ తోరడ గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా శ్రీరామాలయ నిర్మాణానికి నిధులు మంజూరైనాయి. ఈ సందర్భంగా గురువారం డిసిసిబి ఛైర్‌పర్సన్ రెడ్డెమ్మ కష్ణమూర్తి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నష్టాలపై అవగాహన కల్పించాలి

డిఆర్ఓ రాజశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ ఎన్ రాజశేఖర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే నష్టాలపై యువతకు పూర్తి అవగాహన కలిగించాలని డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం డిఆర్ఓ సమావేశం హాల్‌లో జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్, జిల్లా ప్రోహిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి దయసాగర్, స్త్రీశిశు సంక్షేమశాఖ పిడి నాగశైలజలతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై మాస్టర్ ట్రెంర్సా ద్వారా విద్య, వైద్య, స్త్రీ శిశు సంక్షేమ, ఎక్సైజ్ శాలదికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓమాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు భారిన యువత పడకుండా సంబంధితశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు వాడడం వల్ల కలిగే అనర్థాలకు సంబంధించి ముఖ్యమైన కూడలి ప్రాంతాల లోను, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవద్ధల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు వై.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల నివారణకు సంబంధించి యాక్షన్‌ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు. ఇందులో విద్య, వైద్య, స్త్రీ శిశుసంక్షేమ, ఎక్సైజ్ శాఖ, స్వచ్ఛంద సంస్థలతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాలు పైబడిన యువత ఎక్కువమంది మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వారికి మాదకద్రవ్యాలు వాడకం వల్ల కలిగే నష్టాలు, అమ్మకం, కొనడం కూడా నేరమేని తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారి జీవితాలను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో, తిరుపతి పట్టణంలోని రుయా ఆసుపత్రి వ్యక్తిగత, కుటుంబ సభ్యులకు ఉచితంగా కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆయాశాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ల పనులను వేగవంతం చేయండి: జెసి

జాతీయ రహదారుల విస్తరణపై సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా అభివృద్ధికి తోడ్పడే జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్‌హెచ్-71, పీలేరు- కాలూరు రోడ్డు పనులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ సంబంధింత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రొంపిచర్ల మండలం బొంబాయి గారిపల్లి, బండకిందపల్లి, పెద్దగొట్టుగల్లు, సదుం మండలం ఊటుపల్లిలలో పెండింగ్ రోడ్డు పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈపనులను పూర్తి చేసేందుకు తహసిల్దార్లు ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి రోడ్డు పనికి గల కారణాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమావేశంలో చిత్తూరు ఆర్డీఓ రేణుక, కలెక్టరేట్ జి, ఈ సెక్షన్‌ల సూపరింటెండెంట్లు వెంకటేశ్వర్లు, మురళి, పులిచెర్ల తహశీల్దారు అమర్నాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి : ఎంపిడిఒ

గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలిస్తున్న ఎంపిడిఒ నాగరాజు

ప్రజాశక్తి -సోమల: జగనన్న లేఅవుట్‌లో స్థలాలు పొంది గహనిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు గృహప్రవేశం చేసేందుకు నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. గురువారం మండలంలోని కందూరు, బాలప్పగారిపల్లి గ్రామాలలోని లేఅవుట్లలో నిర్మాణాల పురోగతిని సచివాలయ సిబ్బంది సంఘమిత్రలు హౌసింగ్ సిబ్బందితో కలసి పరిశీలించి లబ్ధిదారులకు సూచనలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, మెకానిక్ భాష, పంచాయతీ కార్యదర్శి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి: హౌసింగ్ డిఇ

బంగారుపాళ్యం: గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ డిఈ సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. గురువారం మండల అభివద్ధి కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులు సైట్ ఇంజనీర్లు వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని ఎంపీడీఓ హరి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. హౌసింగ్ డీఈ సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే గ్రామీణ గహనిర్మాణాలకు క్షేత్రస్థాయిలో పనులను త్వరగా పూర్తి చేయాలని గహనిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి రావల్సిన బిల్లు ప్రతిపాదనలు పంపిన వెంటనే మంజూర అవుతున్నదని ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యత చేయరాదని అన్నారు. అలాగే ప్రతి లబ్ధిదారునికి జియోటాగ్ చేసి లబ్ధిదారునికి ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను త్వరగా అందేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గుణశేఖర్ రెడ్డి, వర్క్ఇన్స్పెక్టర్ సతీష్, సచివాలయ కార్యదర్శులు, సైట్ ఇంజనీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తున్న హౌసింగ్ డీఈ సుబ్రమణ్యంరెడ్డి

అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వీటి లక్ష్యసాధన కషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి వర్చువల్ విధానంలో పాఠశాల విద్య, సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, మహిళా శిశు సంక్షేమం, గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు, స్పందన గ్రీవెన్స్, గడపగడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కషి చేయాలని తెలిపారు. వీటిలక్ష్య సాధనలో భాగంగా గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో అనీమీయా నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. బడిపిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావను అదనంగా అందించడం జరుగుతున్నదన్నారు. స్పందన అర్జీలను నిర్ణీత గడువు లోపల సకాలం లోపరిష్కరించాలన్నారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలలో ఇండ్ల నిర్మాణం వేగంగా జరగాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో 2,457 పాఠశాలల్లోని 1,64,051 మంది విద్యార్థులకు రాగిజావను అందించడం జరుగుతున్నదని, గర్భవతులు, బాలింతలలో అనీమియా నివారణకు ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా వారికి అవసరమైన పోషకవిలువలతో కూడిన ఆహారంతో పాటు అవసరమైన వైద్యసేవలు అందించడం జరుగుతున్నదన్నారు. తక్కువ బరువు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి బరువు, ఎత్తు పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని కలెక్టర్ వివరించారు.

పోలీసు కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు తాలూకా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ జనవరి 15వ తేదీన అనారోగ్యంతో లవకుమార్ మరణించారు. ఆయన సతీమని నిర్మలకి కార్పస్ ఫండ్ నుంచి లక్ష రూపాయలు చెక్కును జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జగదీష్ ఆఫీస్ క్లర్క్ పార్థసారథి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మతుడి కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

జిల్లాలో డిఆర్‌డిఒ ప్రాజెక్టు ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమైన డిఆర్‌డిఒ ప్రాజెక్ట్ చిత్తూరు జిల్లాలో ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో రోడ్లు ఏర్పాటు కార్యక్రమం వేగంగానిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. చిత్తూరు- తచ్చూరు జాతీయ రహదారి నుంచి ఏర్పాటు చేయనున్న ఈ రహదారికి సంబంధించి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ చర్చించారు. ఇందుకు సంబంధించి రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని డిఆర్‌డిఓ అధికారుల నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా చేయాలనన్నారు. ఈ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలదని వేగంగా ఈకార్యక్రమం నిర్వహించాలని జూన్ 1వ తేదీ నాటికి రోడ్డుకు సంబంధించిన స్థలం అప్పగించాలని ఒకటో తేదీ నుంచి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు శాఖ అధికారులు తోపాటు, ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, డిఆర్‌డిఒ అధికారి హేమరాజ్‌శర్మ, ఆర్‌డిఓ రేణుక, సూపరింటెండెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'పివికెఎన్' క్యాంటీన్ వేలం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పివికెఎన్ ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో క్యాంటీన్ నిర్వహణ 2023-24 ఏడాది పాటు లీజుకు తీసుకొనేందుకు ఆసక్తి కలిగిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనందరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ వేలం ద్వారా బిడ్డింగ్ నిర్వహించబడుతుందని తెలియజేశారు, దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 29వ తేదీగా నిర్ణయించామని ఇతర వివరాల కోసం 8919962288 ను సంప్రందించాలని కోరారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కమ్మనపల్లి పాఠశాలలో ఆరో తరగతిలో 40 సీట్లు, ఇంటర్‌లో 40 సీట్లు ఖాళీ ఉండటంతో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రోహిణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే, 7,8 తరగతుల్లోనూ మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 3023-24 విద్యా సంవత్సరానికి గాను 80 సీట్లు అందుబాటులో ఉన్నాయని మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ లోపు ఏపికెజిబి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవల్సిందిగా తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, బిసిఎల్ బాలికలు మాత్రమే అడ్మిషన్లకు అర్హులని వివరించారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని, సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో చూసుకోవచ్చు అని తెలిపారు. మరిన్ని వివరాలకు 94943 83617, 94412 14607, 63010 84843 నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు.

ఆర్‌బికెలను తనిఖీ చేసిన ఏడిఏ

ఆర్‌బికెలో రికార్డులు పరిశీలిస్తున్న ఏడిఏ

ప్రజాశక్తి -సోమల: సోమల మండలంలోని పెద్దఉప్పరపల్లి, అన్నెమ్మగారి పల్లి, ఆవులపల్లి గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి రైతు భరోసా కేంద్ర సిబ్బందికి పలు సూచనలను అందజేశారు. ఆర్‌బికెల్లో సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని రైతులకు ఎరువులు సకాలంలో సరఫరా చేస్తూ, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం గురించి రైతులకు తెలియజేస్తూ అందుకు అనుగుణంగా రైతులను ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి సుధాకర్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ అందజేసిన హెచ్‌ఎం

ప్రజాశక్తి - సోమల: మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో గల జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సరస్వతీ పూజ, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి పలువురు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు హరినాధరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల పిఎంసి చైర్మన్ సురేష్, పిఎంసి కమిటీమెంబర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'అక్రమంగా భూమి రాయించుకున్నారు'

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తరతరాలుగా పూజిస్తున్న తమ కులదైవమైన మునీశ్వరస్వామికి కేటాయించిన స్థలంతో పాటు దారికి కేటాయించిన స్థలాన్ని చిత్తూరు రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న అరుణ అనే మహిళా ఉద్యోగి అక్రమమార్గంలో తన పేరుపై మార్చుకున్నదని చిత్తూరు రాంనగర్ కాలనీకి చెందిన సుజాత, రాధా, ఉమ, లలిత, మహేష్, దినేష్ తెలిపారు. గురువారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బాధితుల్లో ఒకరైన మహేష్ గతంలో తన ఇంటి స్థలాన్ని రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి అరుణకు విక్రయించడం జరిగిందన్నారు. అరుణ కొనుగోలు చేసిన స్థలంతో పాటు పక్కనే ఉన్న మునీశ్వరస్వామికి కేటాయించిన స్థలం, దారిని కూడా అక్రమమార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నదని తెలిపారు. అరుణ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఉద్యోగి కావడంతో మహేష్ దగ్గర చాకచక్యంగా మోసగించి సంతకాలు తీయించుకుని తన పేరుపై రాయించుకున్నదని తెలిపారు. తమ పూర్వీకుల సమాధులను కూడా జెసిబిలతో ధ్వంసం చేసిందని, తమ స్థలాన్ని అక్రమంగా కాజేసిన అరుణపై చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రధాన వైద్యులు విజయ్ కుమారి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యమని ప్రధాన వైద్యులు విజయ్ కుమారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన్ పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రి - సామాజిక ఆరోగ్య కేంద్రంలో అపోలో ఫౌండేషన్- టోటల్ హెల్‌క్యారియర్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ చంద్రరెడ్డి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రు ప్రధాన వైద్యాధికారి విజయకుమారి ఆధ్వర్యంలో క్షయ రోగులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వైద్యులు విజయ్ కుమారి మాట్లాడుతూ మండలంలోని దాదాపు 100మంది క్షయరోగులకు రాగులు, జొన్నలు, సజ్జలు, వంటనూనె, పాలపౌడర్ వంటి ఆరురకాలలో కూడిన చిరుధాన్యాలు అందివ్వడం హర్షించదగ్గ విషయమని, వీటి విలువ దాదాపు వెయ్యి రూపాలయల వీటిని క్రమం తప్పక ఉపయోగించుకోవాలన్నారు. వీటిలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉన్నదని ఈ కార్యక్రమంలో ఆరు నెలల పాటు కొనసాగిస్తారని అన్నారు. తుంబకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చంగల్ రాయలు, డిపిఎంఓ మనీ, ఎస్‌టిఎస్, ఎస్టఇఎల్‌ఎస్ ప్రకాష్ శివకుమార్, ఐసిటిసి కౌన్సిలర్ బాబు, ఎంపిహెచ్ఓ బృహస్పతి, ల్యాబ్ టెక్నీషియన్ భువన ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పవిత్ర రంజాన్ ప్రారంభం

ప్రజాశక్తి- పుంగనూరు: ముస్లిము చాంద్రమాన కేలండర్‌ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్'. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెలను భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం 'దివ్య ఖురాన్' గ్రంథం ఈమాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసం'.

ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సందేశాలు

ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్తలా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈమాసాన్ని సష్టించినట్లు చరిత్ర చెబుతోంది. ఈమాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మాలకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈనెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు...

ఉపవాస దీక్షలు: రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహరీతో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగుస్తుంది.

ఇఫ్తార్ విందులు, సుర్మా

ఇఫ్తార్ విందులు: ఖర్జూరపు పండు తిని దీక్ష విరమించే ముస్లింలు ఆ తర్వాత పలురకాలైన రుచికరమైన వంటకాలను భుజిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రయాణంలో ఉన్న వారు ఉపవాసదీక్ష ఉప్పుతో కూడా విరమించే అనుమతి ఉంది. ఈ వంటకాలతో పాటు సంప్రదాయ వంట హలీమ్‌ను తయారు చేసుకుని తింటారు. వీటికి సంబంధిన ప్రత్యేక హోటళ్ళు కూడా ఉంటాయి.

'సుర్మా'తో కళ్లకు కొత్త అందం

కళ్లకు 'సుర్మా' పెట్టుకోవడం కూడా ముస్లింలు సున్నత్ గానే భావిస్తారు. ప్రవక్త హజరత్ మహ్మద్ సదాసుర్మా పెట్టుకునేవారని అంటారు. కాటుక లాగే కళ్లకు రాసుకునే సుర్మా పౌడర్ రూపంలో ఉంటుంది. ముస్లింలు అందమైన భరిణెల్లో వీటిని దాచుకొని ఇంటికి వచ్చిన అతిథులకు అత్తరుతో పాటు కళ్లకు పెట్టుకోవడానికి కూడా ఇవ్వడం సంప్రదాయం. ప్రతి నమాజుకు ముందు సంప్రదాయం ప్రకారం ముఖం, కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుని సుర్మా పెట్టుకుంటారు, ఇది కళ్ళకు మేలుచేస్తుంది.

నమాజ్ విశిష్టత

ప్రతి వారంలోని శుక్రవారం రోజున ముస్లింలు నమాజ్ చేయడం ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఇక రంజాన్ మాసంలో మతపెద్దలతో నమాజ్ చేయించడం ప్రశస్తమైనది. మసీద్‌కు వెళ్ళలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రార్థన చేసి భగవంతుడి కపకు పాత్రులవుతారు. ముస్లింలు రంజాన్ ఆఖరు పది రోజులు ఇళ్ళు వదలి మసీదుల్లో ఉంటూ మహాప్రవక్త అల్లాహ్ గురించి ప్రార్థనలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుర్ ఫితర్ అని అంటారు. నెల పొడుపు చంద్రుని దర్శించిన తరువాత రోజు ఉదయం పండుగను జరుపుకొంటారు. పండుగ ప్రార్థనలను ఈద్గాలోనే జరుపుతారు. నమాజ్ అనంతరం ముస్లింలు, ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహభావం పెంపొందించుకొనుటకు 'అలయ్ బలయ్, ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలను తెలుపుకొంటారు. పండుగ రోజు షీర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండుతారు ఆత్మీయులకు తినిపిస్తారు. వాటితో వీరి నెలరోజుల ఉపవాస దీక్ష పూర్తవుతుంది.

దానధర్మాలు ఎందుకు చేస్తారు..?

ఖురాన్ సిద్ధాంతం ప్రకారం తాము సంపాదించిన దానిలో పేదవారి కొరకు కనీసం నూటికి రెండు రూపాయలు అయినా దానధర్మం చేయాలని భావిస్తారు. పండ్లు, గోధుమలు, సేమియా, బట్టలు, బంగారం మొదలైనవి దానం చేయాలని ఖురాన్ చెబుతోంది. రంజాన్ నెలలో ఇలా దానం చేస్తే నిరుపేద వారు కూడా పండుగ పూట సంతోషంగా ఉంటారని ముస్లిం పెద్దలు చెబుతుంటారు. ఈ దానధర్మ గుణం, భక్తి భావాన సంవత్సరం మొత్తం అనుసరించాలని పవిత్ర రంజాన్ నెలతో ప్రారంబిస్తారు.

ఆకలి అంటే ఎంత కఠినంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తే తప్ప అనుభవంలోకి రాదు అనే భావనతో ఈ రంజాన్ 'రోజు' ఉపవాసదీక్షలు అనే సూత్రాన్ని ప్రతిపాదించారు. లోకంలో ఎంతోమంది అభాగ్యులు, నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కొరకు మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత శాతం కేటాయించి సాటివారికి దాన ధర్మాలు చేయాలని సూచించారు. మనకు ఆకలి వేస్తే భరించడం ఎంత కష్టమో 'రోజా' ఉపవాసం ద్వార తెలియజేసి సాటి నిరుపేదలకు దానధర్మాలు చేయమని పవిత్ర ఖురాన్ సూచిస్తుంది. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలి, లేదా వినాలి అనే నియమమం కుడా ఉంది.

అవినీతికి అడ్డాగా మండల రెవెన్యూ కార్యాలయాలు

అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సప్తగిరి ప్రసాద్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో మండల రెవెన్యూ కార్యాలయాలన్ని కూడా అవినీతికి అడ్డాగా తయారైపోయాని, డబ్బులు లేకుండా పని చేయడం లేదనితెలుగుదేశం నేతలు సప్తగిరి ప్రసాద్, మోహన్‌రాజ్, వెంకటేష్ యాదవ్, సునిల్ చౌదరి, శశికర్‌బాబు, రాజా అన్నారు. గురువారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సప్తిగిరి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సిసెక్షన్‌తో పాటు ఇతర సెక్షన్లలో అవినీతి తిమింగలాలు రాజ్యమేలుతున్నాయని ముఖ్యంగా పెట్రోల్ బంకులు లైసెన్సులు, గ్యాస్‌ఏజెన్సీ లైసెన్సులు, ఎస్సీ ఎస్టీ అత్యాచారాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ ఫండ్స్ సంబంధించిన ఏఫైల్ అనుమతి పొందాలన్నా చేతులు తడపాల్సిందే అని ఆరోపించారు. ఈ అవినీతి తిమింగలాల వలన సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేరుకే టోల్ ఫ్రీ నెంబర్లు ఉన్నాయని, ఫోన్‌చేస్తే స్పందించే నాధుడు లేదని అన్నారు. ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల్లో దొరికిన రెవెన్యూ అధికారుల జాబితా రోజురోజుకి పెరుగుతుందన్నారు. మండల కార్యాలయాలంటేనే ప్రజల హడలిపోతున్నారని, పూర్తిగా పర్యవేక్షణ లోపం, కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు.

సకాలంలో విధులకు హాజరు కావాలి: తహశీల్దార్

ప్రజాశక్తి- సోమల: సచివాలయ సిబ్బంది విధులకు సకాలంలో హాజరై ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమస్యలు లేకుండా చూడాలని తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇరికిపెంట పంచాయతీ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజల నుంచి వచ్చే సమస్యలను అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మేనక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్

స్వచ్ఛ సంకల్పం పై శిక్షణ

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ లతబాలాజీ

ప్రజాశక్తి- కార్వేటినగరం: జగనన్న స్వచ్ఛ సంకల్పానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ లతబాలాజీ పిలుపునిచ్చారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో స్వచ్ఛ సంకల్పంపై కార్యదర్శులలకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సంకల్పంలో బాగంగా తడి, పొడి చెత్తను వేరుచేసి డంపింగ్ యార్డులకు తరలించి కంపోస్టు తయారు చేసి స్థానిక రైతులకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి రైతు రసాయన ఎరువులకు స్వస్తిచెప్పి సేంద్రియ ఎరువుల వాడకంపై మొగ్గు చూపాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు తడి, పొడి చెత్తసేకరణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, అలాగే కంపోస్టు ఎరువులు వాడకం వల్ల కలిగే లాభాలకు రైతులకు విధిగా వివరించాలన్నారు. అనంతరం సర్పంచ్ ధనంజయవర్మ మాట్లాడుతూ కార్వేటినగరం పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని, అదేవిధంగా ప్లాస్టిక్ నివారణకు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మోహన మురళీ, ఈఓపిఎస్ మణి, ఈఓపీఆర్ లక్ష్మిపతి, సర్పంచ్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడా సంబరాలు

ప్రజాశక్తి- నగరి: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట పరిధిలోని మిట్టపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడా సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటి సందర్శన, ఆహార ప్రదర్శన, తక్కువ ధర న్యూట్రిషన్ ఫుడ్‌పై అవగాహన లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్‌వాడీ సిబ్బంది తల్లులకు సంపూర్ణ పోషణపై అవగాహన ఏర్పరిచారు. ప్రతి దినం ఆహారంలో మిల్లెట్స్ కలిపి తీసుకోవడం వలన కలిగే ఆర్యోగపరమైన మేలును వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, ఏఎన్‌ఎంలు, ఆషావర్కర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వైకుంఠనాథ స్వామి కల్యాణోత్సవం

ప్రజాశక్తి- నగరి: మండలంలోని తెరణి వైకుంఠనాథ ఆలయంలో గురువారం స్వామివారి కళ్యాణోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పుష్పాలతో అలంకరించారు. శ్రీదేవి, భూదేవి సమేత వైకుంఠ నాథ స్వాముల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, ఆభరణాలు, పుష్పాలతోను అలంకరించి కళ్యాణోత్సవ పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం విచ్చేసిన భక్తులకు పసుపు, తలంబ్రాలు, ప్రసాదాలు అందజేశారు. సర్పంచ్ నిర్మల డింపుల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దాతల దాతృత్వం అభినందనీయం

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: అంగన్వాడీ కేంద్రాల్లో పేదచిన్నారులకు దుస్తులు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన దాతల దాతృత్వం అభినందనీయమని పెనుమూరు మాజీ మార్కెట్ చైర్మన్ చిన్నమరెడ్డి, సీఐ గంగిరెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి, సిడిపిఓ వినతశ్రీ అన్నారు. మండలంలోని పాపిరెడ్డిపల్లి, నందనూరు పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులు 80 మందికి రెండేసి జతల చొప్పున యూనిఫామ్ దుస్తులను దాతలు నందనూరు గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి, పెద్దకుంటపల్లి గ్రామానికి చెందిన మురళీధర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. పాపిరెడ్డిపల్లె సర్పంచ్ పార్థసారథిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు బిందుమాలతి, సంగీత, సచివాలయం అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'రంజాన్' జరపాలి

జిల్లా సంయుక్త కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ (అన్ను)

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం జరుపుకోవాలని జిల్లా సంయుక్త కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ అన్నారు. గురువారం జరిగిన మైనారిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలందరూ ఉపవాస దీక్షలు ఉంటారని, వారికి కావాల్సిన సదుపాయాలు అన్ని మసీదుల్లో జరుగుతున్నాయని వాటికి తోడుగా వక్ఫ్‌బోర్డు సహకరిస్తుందని అన్నారు. వైస్‌చైర్మన్ గఫార్‌ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ వసిమ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఫిరోజ్, జిల్లా సభ్యులు అక్రమ్, జునైద్ పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే సీఎం లక్ష్యం: ఎంపీపీ

ప్రజాశక్తి- కార్వేటినగరం: మహిళల అభివృద్దే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి లక్ష్యమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం స్థానిక ధర్మరాజులు స్వామి ఆలయ ఆవరణంలో వైఎస్సార్ వైఎస్సార్ పథకాన్ని ఏపీఎం విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విడత వారిగా 98 శాతం నెరవేర్చారని, అందులో భాగంగా మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకాన్ని 25వ తేదీ శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందినప్పుడే ఆ కుటుంబాలు, అన్ని విధాల ముందంజలో ఉంటుందని అన్ని పథకాలను మహిళ ఖాతాల్లో జమ చేస్తూ మహిళా అభివద్ధికి కషిచేస్తున్న జగనన్న వెంటే అక్కచెల్లెమ్మలు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కన్వీనర్ ధనంజయవర్మ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి అందిస్తున్న మూడో విడత వైఎస్సార్ ఆసరాతో ప్రతిఇంటా పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఇండియన్ బ్యాంకు మేనేజర్ మనోజ్ మట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పపథకం ద్వారా మండలంలోని 946 మహిళా సంఘాలకు రూ 9కోట్ల 40 లక్షల 33 వేలు మంజూరు అయ్యిందన్నారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ గోపి, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఎంపీడీవో మోహన మురళీ, ఎంపిటీసీ లక్ష్మమ్మ, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షురాలు మోహన కుమారి, మండల సోషల్మీడియ కన్వీనర్ రఫీ, వెంకటేష్, మహళలు, వెలుగు సీసీలు పలువురు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE :: PUTTUR
O.S.NO. 228 / 2022

Indian Bank, Karvetinagaram Branch ...Plaintiff
Vs
R.Eswaraiah and another .....Defendants

SUIT SUMMONS TO DEFENDANT No.1

D1
R. Eswaraiah
S/o R.Sriramulu,
D.No. 1-214, Raja Street,
Kollagunta Village,
Karvetinagaram Mandal,
Chittoor District.

Please take suit summons that the above case in posted for your appearance on 17-04-2023 before the Additional Junior Civil Judge Cum Judicial First Class Magistrate, Puttur at 10.30 A.M. Failure to appear on the said date by you, the matter will be decided on exparte.

// By Order //
D. DAMODAR REDDY, B.A., B.L.,
ADVOCATE,
Water Tank Street, Puttur.
Cell No. 9440582343

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE , CHITTOOR
I.A.No. 239 of 2021
O.S.No.45 of 2018

Between:
M.Madhava Naidu and others ... Petitioners
And:
M.Gopal Naidu(Died) and others ...Respondents

NOTICE TO 4th RESPONDENT

To
M.Gayathri,
W/o Sumbramanyam Naidu,
Ontillu,Mushtipalle Village,
Mukkalathooru Post,
G.D.Nellore Mandal,Chittoor District.

Please take suit notice that the Petitioners herein have filed the above application in I.A.No.239 of 2021 for impleading you as 4th Defendant to the suit being one of the legal heirs of late M.Gopal Naidu and the said application stands posted to 03.04.2023 for your appearance before the said Court on 03.04.2023 at 10.30 a.m either in person or through your counsel and to file your objections if any, failing which the matter will be decided exparte.

Sd/- K.PATTABHI
Advocate for Petitioners
Place : Chittoor, Date: 23.03.2023

మహారాజరాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
O.S.No : 287 of 2021

కె.నిర్మల మరియు ఇతరులు. ...వాది
V/S
కె.గోవిందమ్మ మరియు ఇతరులు. ...ప్రతివాదులు

6 నుండి 9 ప్రతివాదులకు నోటీసు

6 నుండి 9 ప్రతివాదులు:
6. G.Basavamma, D/o Chengalrayulu,
7. G.Bharathi, D/o Chengalrayulu,
8. G.Saraswathi, D/o Chengalrayulu,
9. G.Bhagyamma, D/o Chengalrayulu,
6 to 9 are residing at Gandla Veedhi, Kanduru Village & Post, Somala Mandal, Chittoor District.

పై కనిన వాదులు దాఖలు చేసిన పై దావాలో మీ హాజరు నిమిత్తమై తేది: 06.04.2023న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని కోర్టు నందు తేది: 06.04.2023న ఉదయం 10.30 గంట లకు పై కోర్టు ఎదుట హాజరై మీ వాదనలను తెలుపుకొన వలెను. లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//By Court Order//
P.JAGAN MOHAN REDDY
Advocate, Piler.

మహారాజరాజశ్రీ పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
I.A.No. 719/2021
O.S.No : 287 of 2021

కె.నిర్మల మరియు ఇతరులు. ...పిటిషనర్స్
V/S
కె.గోవిందమ్మ మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్

6 నుండి 9 రెస్పాండెంట్స్‌నకు నోటీసు

6 నుండి 9 రెస్పాండెంట్స్:
6. G.Basavamma, D/o Chengalrayulu,
7. G.Bharathi, D/o Chengalrayulu,
8. G.Saraswathi, D/o Chengalrayulu,
9. G.Bhagyamma, D/o Chengalrayulu,
6 to 9 are residing at Gandla Veedhi, Kanduru Village & Post, Somala Mandal, Chittoor District.

పై కనిన పిటిషనర్స్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై తేది: 06.04.2023న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని కోర్టు నందు తేది: 06.04.2023న ఉదయం 10.30 గంట లకు పై కోర్టు ఎదుట హాజరై మీ వాదనలను తెలుపుకొన వలెను. లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//By Court Order//
P.JAGAN MOHAN REDDY
Advocate, Piler.